తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
09 జనవరి 2025
పేజీలు : 08


## అంబులెన్స్‌లో మహిళ ప్రసవం



**కొత్తపల్లి, జనవరి 8, (జనంసాక్షి):** అంబులెన్స్‌లో మహిళా ప్రసవించిన ఘటన నారాయణపేట జిల్లా కొత్తపల్లిలో జరిగింది. కొత్తపల్లి మండల పరిధిలోని వీరారం పెద్ద తండాకు చెందిన మనిషా భర్త భాస్కర్ నాయక్ ఇవాళ మధ్యాహ్నం పురిటి నొప్పులు రావడంతో మద్దూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోనిరాగ ఇక్కడి నుంచి జిల్లా ఆస్పత్రికి వెళ్ళమని రిఫర్ చేశారు. 108 అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యంలో మగ బిడ్డకు జన్మనిచ్చింది ఈఎంటి తాజుద్దీన్, పైలట్ ఫయాజ్ ఖాన్ సకాలంలో తగిన చర్యలు తీసుకున్నారు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని వెల్లడించారు.

## ఠాణాలో ఫిర్యాదు చేయండి



**పాపన్నపేట,జనవరి 08, (జనంసాక్షి):** చరవాణీ అపహా రణకు గురైనా వెంటనే ప్రజలు స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఇటీవల వివిధ ప్రాంతాలలో చరవాణీలు పోగొట్టుకున్న మం డలానికి చెందిన ఇద్దరు బాధితులవి సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేశారు. బుధవారం ఠాణాలో సంబంధితులకు చరవాణీలు ఎస్ఐ అందజేశారు.

## చరిత్రకెక్కిన మేఘా రక్తదాన శిబిరం

- ఒకే రోజు 559 యూనిట్ల రక్తం సేకరణ
- వనపర్తి జిల్లా వ్యాప్తంగా మొట్టమొదటిసారిగా 559 యూనిట్ల సేకరణ



**వనపర్తి బ్యూరో, జనవరి 08, (జనంసాక్షి):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేఘా రక్తదాన శిబిరం అట్టహాసంగా కొనసాగింది. వనపర్తి నియోజకవర్గంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా వేలాదిగా జనం తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానాన్ని చేశారు. ఈ రక్తదాన శిబిరాలలో హైయెస్ట్ 559, యూనిట్స్ రక్తం సేకరించినట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం చరిత్రలో నిలిచిపోయిందని వారు పేర్కొనడం గమనార్హం, రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన వనపర్తి నియోజకవర్గ పరిధి లోని అన్ని మండలాలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొని రక్తం దానం చేసిన దాతలు అందరికీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన పుట్టినరోజు వేడుకలను వనపర్తి మండలం చిట్యాల గ్రామ శివా రులో గల చేయూత అనాధ ఆశ్రమంలో జరుపుకున్నారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి తన సతీమణి శారదా రెడ్డి విద్యార్థులతో

మిగతా 10లో..



## కిడ్నాప్ కేసును 24 గంటలలోపు ఛేదించిన పోలీసులు

**గద్వాల నడిగడ్డ, జనవరి 8, (జనంసాక్షి):** ఆపద సమయంలో పోలీస్ వారు అందించిన తక్షణ సేవలను ప్రజలు గుర్తించి సంతృప్తి వ్యక్తపరచడం ఏంతో అభినందనీయం అని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అన్నారు. సోమవారం శాంతి నగర్ పట్టణానికి చెందిన కిరణం వ్యాపారి రమేష్ కిడ్నాప్ కేసును కేవలం 8 గంటలలో ఛేదించిన సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు, సన్నిహితులు బుధ వారం జిల్లా ఎస్పీని కలిసి కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిడ్నాప్ అయిన సంఘటన వివరాలు, పోలీస్ వారిని సంప్రదించిన అంశాలను బాధితుడిని, వారి భార్యను అడిగి తెలు సుకున్నారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ కిడ్నాప్ అయిన భర్త నుండి పోన్ రాగానే భార్య అనుమా నాస్పదంగా భావించి వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వడం అభినందనీయం అని, వెంటనే పోలీస్ వారిని సంప్రదించడం ద్వారా పోలీస్ అధికా రులు, సిబ్బంది, ఐటి సెల్ సిబ్బంది ఏంతో శ్రమించి కేవలం 8 గంటలలో హైదరాబాదు వెళ్లి కేసును ఛేదించగలిగారని అన్నారు. సమస్యలు వచ్చిన పుడు ప్రతి మహిళ పోలీస్ స్టేషన్ ను గుర్తించుకొని వచ్చి జరిగిన అన్యాయం పై దైర్యంగా ఫిర్యాదు ఇవ్వగల గాలి అని అప్పుడే వీలైనంత త్వరగా పోలీస్ యం త్రాంగం సమస్యను పరిష్కరించే దిశగా కృషి చెయ్య డం జరుగుతుందని ఎస్పి అన్నారు. మిస్సింగ్ కేసుల లో ముఖ్యంగా మహిళల మిస్సింగ్ కేసులలో పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తమై ఛేదించి విదంగా కృషి చేస్తుందని అన్నారు.

మిగతా 10లో..

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు

- అప్రమత్తత అవసరం
- గీతా పబ్లిక్ స్కూల్లో అవగాహన సదస్సులో అదనపు ఎస్పీ ఎస్ మహేందర్




**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 8, (జనంసాక్షి):** సైబర్ నేర గాళ్ల చేతిలో మోసపోవద్దు. అప్రమత్తత అవసరమని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు. విద్యార్థులను చైతన్య పరచాలని ఉద్దేశ్యంతో సైబర్ జాగృత దివాస్ కార్యక్రమంలో భాగంగా డిజి షికా గోయల్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మెదక్ జిల్లా మంబోజిపల్లి లోని గీత స్కూల్ లో డిజిటల్ అరెసు, సైబర్ నేరాలపై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీస్పీ సుభాష్ చంద్ర బోస్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఎక్కువగా ప్రజలు మోసపోయి చాలా డబ్బులు పోగొట్టుకున్న డిజిటల్ అరెస్టుకు సంబంధించిన సైబర్ క్రైమ్ ఎలా జరుగు తుంది. ప్రజలు ఎలా మోసపోతున్నారు అనే దాని గురించి వారికి వివరించారు. అంతే కాకుండా %cyber Crime www. cybercrime. gov.in%, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపా ర్టెంట్స్‌పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగా హన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరు గుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్ర మత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదం డ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామం లలో కూడా సైబర్ నేరాల గురించి వారు తెలుసుకు న్నది వివరించి వారిని కూడా అప్రమత్తం చేయాలి అని చెప్పా రు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా %https://cybercrime. gov.in%/ ద్వారా ఫిర్యాదు చేయా లని వారికి సూచించారు. మీ ఆన్‌లైన్ కార్యకలాపాలలో మీకు సహాయం చేయడానికి సమా చారం ఇవ్వడానికి ఎల్లప్పుడూ మీకు నమ్మిన వ్యక్తులకు మాత్రమే మీ పూర్తి వ్యక్తి గత సమాచారం ఇవ్వండి. సైబర్ క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను

# వేగవంతంగా పూర్తి చేయాలి

◆ **జిల్లా కలెక్టర్ సంతోష్**





**గద్వాల నడిగడ్డ, జనవరి 8 (జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం అయిజ మున్సిపాల్టీలో వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని పెండింగ్ పనులను నాణ్యతతో కూడిన విధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెద్దవాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను పరిశీలించి, అంబేద్కర్ చౌక్ నుండి ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్-వెజ్ మార్కెట్‌కి నేరుగా వెళ్లే రహదారిని మూసివేసి ట్రాఫిక్ కోసం డివైడర్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ప్రజలకు రాకపోకలో ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్-వెజ్ మార్కెట్ పనుల పురోగతిని సమీక్షించి,పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మార్కెట్‌కి అనుబంధంగా ఉండే ప్రవేశ రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. గద్వాల నుంచి ఐజా వరకు రోడ్డు మరమ్మతులు పరిశీలించి, రోడ్డు పనుల నాణ్యతను పరిశీలించారు. గద్వాల, ఐజా మునిసిపాలిటీలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రహదారులు, సీసీ రోడ్డు పనుల ప్రస్తుత స్థితిని చూసి, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనులను సమాంతరంగా వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గద్వాల, ఐజా ప్రవేశదారుల వద్ద ఉన్న రహదారి పనులను ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పూర్తి చేయాలని సూచించారు.ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న, మున్సిపల్ కమీషనర్ రాజయ్య, ఆర్అండ్‌బీ ఈఈ ప్రగతి, కిరణ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంపై దాడిని నిరసిస్తూ మాగనూర్‌లో రాస్తారోకో



**మాగనూర్, జనవరి 8, (జనంసాక్షి):** రాష్ట్ర బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడిని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బిజెపి కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పార్టీ కార్యాలయంపై దాడి చేయడం సమంజసం కాదనీ అన్నారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను తక్షణమే అరెస్ట్ చేయాలని లేని పక్షంలో బిజెపి కార్య కర్తలు దాడికి ప్రతిదాడి చేయ డం జరుగుతుందని హెచ్చరించ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దౌర్జన్యం, గుండాయిజం పెరిగిపోయిం దని అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అనుకుంటే ఈ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ గుండాలను కాంగ్రెస్ కార్యకర్తలను రోడ్లపై తిరుగనివ్వమని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శిపై దాడి చేసినంతమాత్రాన భయపడే ప్రసక్తి లేదని అన్నారు. బిజెపి పార్టీ అనుకుంటే ఈ దేశంలో 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది ఆ రాష్ట్రాల కాంగ్రెస్ కార్యాలయాలపై దాడి చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. ఇప్పటికైనా పోలీస్ శాఖ స్పందించి కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కృష్ణ, మాగనూరు మండలాధ్యక్షులు జి. నారాయణ, జి. శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కనకరాజు, సీనియర్ నాయకులు జయనంద్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు అశోక్ గౌడ్, నరసప్ప, రాఘవేంద్ర , సీనియర్ నాయకులు తిమ్మప్ప, పురుషోత్తం రెడ్డి, లింగప్ప, వెంకటప్ప, ఆంజనేయులు, బీజేవైఎం నాయకులు భరత్ కుమార్, సుమన్, వినోద్, నవీన్, సాయి, వీరేష్ బి. రవి బండి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి హేయమైన చర్య





**ఊర్కొండ, జనవరి 8, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడికి నిరసనగా ఊర్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహ నం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని, భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని ఇలాంటి భౌతిక దాడులు పునరావృతం అయితే బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని, కార్యాలయంపై దాడికి ప్రయత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ బిజెపి నాయకులు లక్ష్మ రెడ్డి, ఓర్సు ఆంజనేయులు, రాజేందర్ గౌడ్, పూర్ణదీప్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, సురేష్, మల్లేష్, నిరంగన్, మున్నా, నిలకంఠం రెడ్డి, శ్రీనివాసులు, రాములు, వివిధ గ్రామాల బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఉచిత పశు వైద్య శిబిరం

**సిద్దిపేట టౌన్, జనవరి 08, (జనంసాక్షి):** సిద్దిపేట మండల పరిధిలోని చిన్న గుండవెల్లి గ్రామంలో బుధవారం రోజు పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందన మాట్లాడుతూ పశు సంపద పాల ఉత్పత్తి పెరగడానికి రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాడి పశువులు ఎదకు వచ్చినప్పుడు గోపాలమిత్ర ద్వారా ఎదన సూదులు వేయించుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని గల పునర్ ఉత్పత్తికి యోగ్య మైన పశువులను పరీక్షించి తగిన మందులను మరియు పాడిపశులు పోషణ దూడల ఆరోగ్య సమస్యలు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, డాక్టర్ స్వాతి, డాక్టర్ నిహారిక, డాక్టర్ శ్రవణ్ కుమార్, సూపర్వైజర్ సత్తార్, గోపాలమిత్ర బాలకిషన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.






## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**కృష్ణ, జనవరి 08, (జనంసాక్షి):** మండలం కేంద్ర జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవం 2025లో భాగంగా ఏఎంవిఐ రఘుబాబు విద్యార్థులకు ఎస్ఐ ఎండీ నవీద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మైనర్ విద్యార్థులు వాహనం నడిపినట్లయితే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించే విధంగా చెప్పాలని విద్యార్థులకు తెలిపారు. సైబర్ నేరాలపై విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లో ఆపరచిత వ్యక్తులు పంపిన మెసేజ్లకు స్పందించగల అయితే వెంటనే పోలీసులకు సంప్రదించాలని సూచించారు.

## డప్పు కళాకారుల మండల కమిటీ ఎన్నిక



**మిడ్జిల్, జనవరి 8, (జనంసాక్షి):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కళాకారుల కవాతు ప్రదర్శనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మాదిగ కళాకారులను ఏకం చేస్తూ జిల్లా మండల గ్రామ స్థాయిలో కమిటీల నిర్మాణంలో భాగంగా డప్పు కళాకారుల మిడ్జిల్ మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సురేష్ మాదిగ, చెన్నయ్య, వెంకటయ్య, అధ్యక్షుడిగా కొమ్ము వంశీ, ఉపాధ్యక్షులుగా వెంకటయ్య, ధనరాజ్, మనోజ్, ప్రధాన కార్యదర్శిగా క్రాంతి కుమార్, సహాయ కార్యదర్శిలుగా యాదయ్య, రాజు, రాము పరశురాం, కోశాధికారి ఆంజనేయులు కార్యవర్గ సభ్యులుగా శ్రీధర్, జంగయ్య, హరికృష్ణ, బాలస్వామి, వంశీ, శ్రీకాంత్, మహేందర్, మహేష్, అంజి, గణేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**చేర్యాల, జనవరి 08, (జనంసాక్షి):** చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన దొమ్మట లచ్చవ్వ కు ప్రభుత్వం నుంచి మంజూర్కైన నలబై ఒక వేళ రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు యూత్ ఇంచార్జ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివగారి అంజయ్య చేతుల మీదుగా బుధవారం వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా బాధితురాలకి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు కోసం కృషి చేసిన జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకాల పర్వతాలు యాదవ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్, పట్టణ యూత్ అధ్యక్షులు యాట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై కళా ప్రదర్శన



**నారాయణపేట జిల్లా బ్యూరో, 8 జనవరి, (జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు ఆర్‌టీఓ సహకారంతో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి.రషీద్ సూచనల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బుధవారం ఆర్టీవో కార్యాలయ ఆవరణలో బస్సు, లారీ, జీపు డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారుల కు రోడ్డు భద్రత నియమాల గురించి, రోడ్డు ప్రమాదాల గురించి కళా కారులు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారు నడిపే వాళ్ళు సీట్ బెల్టులు వేసుకోవాలని వాహనానికి సంబంధించి సరైన ధ్రువపత్రాలను తమ దగ్గర ఉంచుకోవాలని తెలియజేశారు. ఆర్‌టిఓ మేఘా గాంధీ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రవిశంకర్, కిరణ్, ఎర్ర నరసింహ, ఎర్ర బాలయ్య, చల్లా లక్ష్మి, అరుణ, సుగుణ, రాధా జ్యోతి, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

- **పోలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిల్వర్ మెడల్స్ అందజేత**



**సదాశివపేట, జనవరి 8, (జనంసాక్షి):** 2023-విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బుధవారం సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు పోల శ్రీనివాస్ వారి తండ్రి బ్రహ్మానందం జ్ఞాపకార్థం పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వైష్ణవి, సానియా విద్యార్థులకు సిల్వర్ మెడల్స్‌ను అందజేశారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో, పాఠశాల స్థాయి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మార్కండేయ పంప్ హౌస్‌ను సందర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి, జనవరి 8, (జనంసాక్షి):** మండల పరిధిలోని షాయిన్పల్లి గ్రామ సమీపంలో గల మార్కండేయ పంప్ హౌస్ బుధవారం నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 76.61 కోట్ల రూపాయలతో 7310 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో స్టార్ట్ చేసిన ఈ పంప్ హౌస్ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పెండింగ్ లో ఉండిపోయిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పట్టు బట్టి రైతులకు అందించాల్సిన పరిహారం ఇప్పించి, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి, తరచుగా సంబంధిత అధికారులతో మాట్లాడి దగ్గర ఉండి పూర్తి చేయించడం జరిగిందన్నారు. ఇప్పటికే రెండు సార్లు ట్రయల్ రన్ కూడా పూర్తి చేసుకొని, ఇంకో వారం రోజుల్లో గౌరవ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క పర్యటనలో పంప్ హౌస్ ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు, తిరుపతయ్య, వెంకటస్వామి, అమృత రెడ్డి, వీరేందర్, నజీర్, వాలియా నాయక్, మాన్య నాయక్, తిరుపత య్య గౌడ్, పష, వెంకటేష్ గౌడ్, ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, ఖలీల్, అవంతి, శంకర్, హరీశ్వర్ రెడ్డి, రామకృష్ణ, మిద్దె సూరి, శ్రీకాంత్, ఉన్నారు.

# ఖిల్లాలో ఘనంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- **కార్యకర్తలే నా బాలం మేఘా రెడ్డి**



**ఖిల్లా ఘనపురం, 8 జనవరి, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం గట్టుకడిపల్లి అంజనగిరి చరిత్రగల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం శాసన సభ్యులు మెగా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక కాంగ్రెస్ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెగారెడ్డి పాల్గొన్నారు. కార్యకర్తల నాయకుల అభిమానానికి శిరసా వహించి పనిచేస్తానని కార్యకర్తలతో ముచ్చటించడం జరిగింది. అనంతరం ఘనపురం స్థానిక ప్రయాణికుల ప్రాంగణ ఆవరణలో కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకలు మెగా రెడ్డి పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం డీకే తండా మోడల్ స్కూల్ విద్యార్థులుతో కలసి మేఘా రెడ్డి తనా పుట్టినరోజు విద్యార్థులతో ఆప్యాయంగా కలిసిపోయి జరుపుకున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మేఘా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులతోతో కలసి నా పుట్టిన రోజును జరుపోకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఎవరోదించాలని అన్నారు. ఈ మోడల్ స్కూల్ పాఠశాలకు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించి అతి త్వరలోనే ఆటల మైదానంగా చేసి విద్యార్థులకు అప్పజెప్తామని ఈ విషయమై స్థానిక మండల విద్యాధికారి జయశంకర్ స్కూల్ ఆట మైదానం పై తాసిల్దార్ కార్యాలయంలో ఈ భూమి యొక్క పూర్తి సమాచారం తీసుకొని మైదానికి అయ్యే ఖర్చు ఎంత అవుతుందో ఇన్ఫిమేషన్ ఇవ్వగలరని మండల విద్యాధికారికి సూచించడం జరిగింది. అనంతరం పాఠశాలలో విద్యార్థుల మంచి నీటి ప్యూరిఫైర్ వాటర్ మిషన్ తన సొంత ఖర్చుతో ఏర్పటు చేస్తానని శాసనసభ్యులు మెగా రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. అనంతర విద్యార్థులు కలిసి కేక్ కట్ చేసి నోటు పుస్తకాలు పెన్నులు విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, నాయకులు సాయి చరణ్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సింగల్ విండో ఉపాధ్యక్షుడు క్యామ రాజు, మాజీ ఎంపిపి, క్యామ వెంకటయ్య, ముదావత్ రవి, వెంకట్రావు, నాయక్, గంజాయి రమేష్, ఒమేష్, రామకృష్ణ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, ఆగారం ప్రకాష్, రాములు ,విజయ లక్ష్మి, అజీమ్, ముజహీద్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.



# అధికారం తలకెక్కొద్దు

- **ప్రజాస్వామ్యంలో హింస రాజకీయాలు, భౌతికదాడులకు తావు లేదు**
- **బిజెపి మరికల్ మండల నాయకుడు రాజేశ్**



**నారాయణపేట జిల్లా బ్యూరో, 8 జనవరి, (జనం సాక్షి):** అధికారం శాశ్వతం కాదని అధికారాన్ని తల్కెక్కించుకోవద్దని మరికల్ మండల బిజెపి నాయకుడు రాజేశ్ యాదవ్ ఒక ప్రకటనలో హితవ పలికారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లాగా వ్యవహరిస్తూ రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది పిరికిపిందల చర్య ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ తన తీరును మార్చుకోక పోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర బీజేపీ ఆఫీస్ గేటు వద్ద దాడికి పాల్పడటం దుర్మార్గం అన్నారు. బీజేపీ కార్యాలయం ముందు వరకు చేరుకుని రాళ్ల, కర్రలతో కాంగ్రెస్ గూండాలు పోలీసుల సమక్షంలో, ఆఫీస్ పైన, బీజేపీ కార్యకర్తలపైన దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలకు, భౌతిక దాడులకు తావు లేదన్నారు. ఇలాంటి రాజకీయాలకు మేం పూర్తి వ్యతిరేకమని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి కక్షపూరిత, ద్వేషపూరిత రాజకీయాలు రాష్ట్రంలో పెరిగిపోయాయనీ అన్నారు. గతంలో సొంత పార్టీకి చెందిన ముఖ్య మంత్రులను గద్దెదించేందుకు మతకల్లోలాలు సృష్టించిన దుర్మార్గమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీ సొంతం అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే అసమర్ధ పాలనతో ప్రజల్లో ఆదరణ కోల్పోతున్న తరుణంలో అసహనంతో ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోందన్నారు. ఇలాంటి దాడులను ఆపక పోతే ఆతర్వాత తలెత్తే పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలో బీజేపీ కార్యాలయంపై దాడిచేసిన మా కార్యకర్తలను గాయప రిచిన విషయం ముఖ్యమంత్రికి ఇంతవరకు తెలియదా ఎందుకు స్పందించలేదని అని ప్రశ్నించారు. అసహనం కోల్పోయి మీరు చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తలు తిరగబడితే దేశంలో కాంగ్రెస్‌కు ఉన్న కొద్దిపాటి నాయకులు తిరుగలేని పరిస్థితులు ఏర్పడుతాయనీ అన్నారు. రాష్ట్రంలో ఈ రకమైన దాడు లతో భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. మా సహనాన్ని అసమర్థతగా భావించొద్దు మేం హింసా రాజకీయాలను ప్రోత్సహించం. అలాగని మాపై దాడులు చేస్తే ఊరుకోం ఎవరి వ్యాఖ్యలైనా మీకు నచ్చకపోతే నిరసన తెలియజేయాలి కానీ కార్యాలయంపై భౌతికంగా దాడి చేయడం, రాళ్ల, కర్రలతో దాడికి దిగడం సరికాదన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని హితవపలికారు.

# గ్రంథాలయాలే విజ్ఞాన సముపార్జన కేంద్రాలు

- **గ్రంథాలయ చైర్మన్ రాజేందర్**



**బిజినపల్లి, జనవరి 8, (జనంసాక్షి):** రోజు రోజుకు మానవ జీవనశైలి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో సంచలన మార్పులు చోటు చేసుకోవడంతో భవిష్యత్తు తరాలకు గ్రంథాలయాలే విజ్ఞాన సముపార్జన కేంద్రాలుగా విరాజిల్లుతాయని గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలో గ్రంథాలయ చైర్మన్ రాజేందర్‌ను బిజినపల్లి మండలంలోని శాయినిపల్లి మాజీ సర్పంచ్ దంపతులు అవంతి శంకరులు మర్యా దపూర్వకంగా కలిసి శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. శాయినిపల్లి గ్రామంలో ఉన్న గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడాలని ఆయనను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న గ్రామ యువత తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలిపి, మొక్కను అందజేశారు.



## మైనంపల్లి హనుమంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**నర్సాపూర్, జనవరి 8, (జనంసాక్షి):** మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మనోహరాబాద్ గ్రామంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల మల్లేష్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన కొల్చారం మండల కాంగ్రెస్ నేతలు





**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 8, (జనంసాక్షి):** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతన్న జన్మదిన సందర్భంగా బుధవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలోని బంగారమ్మ అమ్మవారిని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శించుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రచార రథంపై ఉన్న హనుమంత అన్నను నరసాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు సమక్షంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున వారిని ఘనంగా సన్మానించారు. అమ్మవారి ఆశీస్సులతో మెదక్ ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాబోవు కాలంలో మెదక్ జిల్లాకు మరింత సేవ చేసి అందరి మనసులో హనుమంతన్న ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. కొల్చారం మండలపై ప్రత్యేక దృష్టి సారించి మండల అభివృద్ధికి తనవంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎక్స్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మరెల్లి అనిల్, నర్సాపూర్ మండల బీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోండి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 8, (జనంసాక్షి):** ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకలాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు %https://tgcet.cgg.gov.in% ద్వారా ఆన్లైన్‌లో ఫిబ్రవరి 1వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గుర కులంలో 9వ తరగతిలో ప్రవశాల కోసం, ఖమ్మంలోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బిజెపి నాయకుడు రమేష్ బిదురి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

- సాదుల కాంగ్రెస్ యువజన నాయకులు పవన్ కుమార్



**నంగునూరు, జనవరి 8, (జనంసాక్షి):** కాంగ్రెస్ అధినేత, ఎంపీ ప్రియాంక గాంధీపై బిజెపి నేత రమేష్ బీదూరి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను నంగునూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. నంగునూరు మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండలం మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్‌లు మాట్లాడుతూ. బిజెపి నేత రమేష్ బేదూరి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు మహిళ లోకాన్ని అవమానించినట్లేనని, వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అవమానకర వ్యాఖ్యలు వెంటనే వెనక తీసుకోవాలని అన్నారు. రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఎన్నో సేవలు దేశ ప్రజలకు అందజేశారని, ఇలాంటి గొప్ప కుటుంబంపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. సోనియా గాంధీ కుటుంబసభ్యులపై విమర్శలు చేసిన చూస్తూ ఊరుకోమన్నారు. అత్యధిక మెజారిటీతో ఎంపీగా గెలిచి, తొలిసారిగా పార్లమెంటులో అడుగు పెట్టిన ప్రియాంక గాంధీకి బీజేపీ నేత క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బడే అశోక్, బడుగు సదానందం, సిద్రం, రాజు పాల్గొన్నారు.



# మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

- పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి
- సిఐటియూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి

**శివ్వంపేట, జనవరి 8, (జనంసాక్షి) :** గ్రామ పంచాయితీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు. పంచాయితీ సిబ్బందికి గత 5,6 నెలల వేతనాలు చెల్లించాలని తమ డిమాండ్లు నేరవేర్చాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, బకాయి వేతనాల చెల్లింపులలో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే అనేక రూపాల్లో ఉద్యమాలు చేసి టోకేన్ సమ్మెకు దిగామని ఆయన తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేని యెడల జనవరి 10 తర్వాత ఎపుడైనా నిరవధిక సమ్మెకు దిగుతామని ఆయన హెచ్చరించారు. గ్రామ శుభ్రతతో పాటు ప్రభుత్వ అనేక పథకాలను గ్రామ పంచాయతీ కార్మికులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని గత 5, 6 నెలల నుండి వేతనాలు లేక కుటుంబ పోషణ భారమైందన్నారు. రాబోయే సంక్రాంతి నాటికైనా పెండింగ్లో వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి శంకర్ బాలకృష్ణ, వసంత, స్వామి, అశోక్, వీరస్వామి, సిద్ధమ్మ, పద్మ పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు అండ

- టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట, జనవరి 8, (జనంసాక్షి):** సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం నాడు సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు 2, లక్షల 82 వేల రూపాయల విలువగల చెక్కులను టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసుకొని కార్పొరేట్ వైద్యశాల లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ కొండంత అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చేర్యాల ఆంజనేయులు, సదాశివపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, తాజా మాజీ సర్పంచ్ ఇందూరి గంగన్న, తాజా మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్, మమతా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్కూరి మాణిక్ రెడ్డి, ఆశిర్ రెడ్డి, తాజా మాజీ ఉప సర్పంచ్ సయ్యద్ భాష, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ యూసుఫ్, నాయకులు వడ్ల బింబాధర్ చారి, మెట్టు బసవరాజ్, పిఏసిఎస్ డైరెక్టర్ గొంగులూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి

- ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బిఎన్ రావు



**హుస్నాబాద్, జనవరి 08, (జనంసాక్షి):** గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలో పేతం చేస్తేనే దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ బిఎన్ రావు అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని బిఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో ఉమ్మడి కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ బిఎన్ రావు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. వ్యవసాయ విద్య వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి, పట్టభద్రుల ప్రధాన సమస్య నిరుద్యోగ సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు. చదువుకున్న యువత మానవ వనరని, మానవ వనరే దేశ సంపదని అన్నారు. నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని, మొదటి ప్రాధాన్యత ఓటును నాకు వేసి మద్దతు తెలపాలని డాక్టర్ బిఎన్ రావు కోరారు.

# ఉద్యాన ఉత్సవ్ సందర్శనలో పాల్గొన్న రైతులు, అధికారులు



**నర్సాపూర్, జనవరి 8, (జనంసాక్షి):** సికింద్రాబాద్ రాష్ట్రపతి నిలయంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన ఉత్సవ్ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ డివిజన్ వ్యవసాయ అధికారులు ఏడి సంధ్యారాణి, ఏవో దీపిక, ఏఇవోలు చంద్ర వేణి, దుర్గాప్రసాద్, రవి వర్మ, తేజస్విని తోపాటు తెలంగాణ రైతు రక్షణ సమితి, రాష్ట్ర అధ్యక్షులు, శ్రీహరి రావు, గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు యాద గౌడ్, జిల్లా ముఖ్య సలహాదారులు చంద్రశేఖర్ మిర్యాల తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లోని ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తుల ఆహ్వానం

• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 8, (జనంసాక్షి):** గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 5వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్ ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలలో 9వ తరగతి ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతుల్లో ఖాళీల కొరకు ప్రవేశాలు, టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను కామన్ ప్రవేశ పరీక్షకు (ఇంగ్లీషు మీడియం) జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే దరఖాస్తు లకు చివరి తేదీ వచ్చే నెల ఫిబ్రవరి 1 అని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదిన ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి: కులం సర్టిఫికేట్ నెంబరు, ఆదాయం సర్టిఫికెట్ నెంబరు, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికేట్, ఫొటోలు. ఇందుకోసం దరఖాస్తులను %https://tgcet.cgg.gov.in% వెబ్సైట్ ద్వారా ఆన్లైన్‌లో మాత్రమే సమర్పించాలన్నారు.

## ప్రతి విద్యార్థి ఏకగ్రతతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

• హుస్నాబాద్ ఎస్ఐ. మహేష్



**హుస్నాబాద్, జనవరి 08, (జనంసాక్షి):** ప్రతి విద్యార్థి ఏకగ్రతతో చది వి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హుస్నాబాద్ ఎస్ఐ. మహేష్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ మంటెస్సరి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు,సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గుడ్ టచ్ బాడ్ టచ్, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని అన్నారు. జులై 1 నుండి అమలవుతున్న నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మహమ్మద్ అబ్దుల్, ఉపాధ్యాయులు షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**చిన్నశంకరంపేట జనవరి 8, (జనంసాక్షి):** ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ హైదరాబాద్, డాక్టర్ ఎమ్మెస్ రెడ్డి హాస్పిటల్, మౌలాలి బ్రాంచ్ (హాస్పిటల్ చైర్మన్ శ్రీ రాంచందర్) ఆధ్వర్యంలో చిన్నశంకరంపేట మండల పరిధిలోని గజగట్లపల్లి, సంగాయిపల్లి, కొర్విపల్లి, గెరిల్లతాండ, యుపిఎస్ గవ్వలపల్లి ప్యాటగడ్డ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా (కంటి పరీక్షలు) చేయడం జరిగింది. ఈ కంటి పరీక్షలు చేసిన పిదప అవసరం ఉన్న విద్యార్థులకు కళ్ల అద్దాలు ఇవ్వడంతో పాటు, ఇంకా ఎక్కువగా ప్రాబ్లమ్ ఉన్న విద్యార్థులకు కంటి హాస్పిటల్‌కు వెళ్ళవల సిందిగా సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ప్రాబ్లమ్స్ ఉన్నాగాని వారి హాస్పిటల్‌కు వెళ్తే ఉచితంగా వైద్యం అందిస్తామని ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్, ఎమ్మెస్ రెడ్డి లయన్స్ (కంటి) హాస్పిటల్ మౌలాలి బ్రాంచ్ హైదరాబాద్ నుండి వచ్చిన డాక్టర్స్ బృందం తెలిపారు. ఈ వైద్య పరీక్షలు మండల విద్యాధికారి పుష్పవేణి పాఠశాలలలో చదువు తున్న విద్యార్థుల మీద ప్రేమతో, ప్రత్యేకమైన చొరవ తీసుకొని హాస్పి టల్ యాజమాన్యంతో మాట్లాడి ఉచితంగా కంటి పరీక్షలు చేయించారు. హెచ్ఎం గాలయ్య హాస్పిటల్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- డీటీఎఫ్అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, కిష్టయ్య
- చేర్యాలలో డీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ




**చేర్యాల, జనవరి 08, (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కిష్టయ్య డిమాండ్ చేశారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం ముందు ఎంఈఓ రచ్చ కిష్టయ్య చేతుల మీదుగా డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. డిటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ. పెండింగ్ డీఏలు వెంటనే విడుదల చేయాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రభుత్వ విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. 317 జీవో సంబంధిత బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి మల్లయ్య, రాజయ్య, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## పిఆర్టీయూ ఆధ్వర్యంలో ఉచిత సర్వీస్ పుస్తకల పంపిణి



**నాగల్గిద్ద, జనవరి 08, (జనంసాక్షి):** నాగల్ గిద్ద మండలంలో పిఆర్టీయూ సం గారెడ్డి జిల్లా అధ్యక్షులు మణేయ్య ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు ఆదేశాల మేర కు నాగల్ గిద్ద మండల పిఆర్‌టీయూ అధ్యక్షులు శేరికర్ రమేష్, ప్రధాన కార్య దర్శి నాగ్ నాథ్ ఆధ్వర్యంలో 2024-25 నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులకు ఉచిత సర్వీస్ పుస్తకాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పిఆర్‌టీయూ అధ్యక్షులు రమేష్, నాగ్ నాథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారంచడానికి పిఆర్‌టీయు ఎప్పుడు ముందు ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అదే విధంగా నిన్న జరిగిన జిల్లా కార్య నిర్వాహక వర్గ సమావేశానికి మండలం నుండి పెద్ద ఎత్తున హాజరు అయిన ఉపాధ్యాయులందరికి ధన్యవాదములు తెలియజేశారు. అదే విధంగా జిల్లా శాఖ అడగగానే సర్వీస్ సేవ పుస్తకాలు ఉచిత పంపిణి చేసినందుకు రాష్ట్ర పూర్వ ప్రధానకార్యదర్శి గుండు లక్ష్మిణ్, జిల్లా అధ్యక్షులు మానేయ్య ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభుకి మండల శాఖ పక్షాన ప్రతేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నగల్ గిద్ద ఎంఇఓ మన్మథ కిషోర్, నాగల్ గిద్ద కాంప్లెక్స్ హెచ్ఎం శంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సూర్యకాంత్, జీవన్, రాజు పాల్గొన్నారు.



## తూప్రాన్‌లో కీర్తన గోల్డ్ లోన్స్ రావడం అదృష్టం

**తూప్రాన్, జనవరి 8, (జనంసాక్షి):** వ్యాపారత్మకంగా అభివృద్ధి చెందుతున్న తూప్రాన్ పట్టణానికి కీర్తన గోల్డ్ లోన్స్ రావడం ఈ ప్రాంత ప్రజలకు మరింత ఉపయోగపడుతుందని తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ తెలిపారు. తూప్రాలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా కీర్తి నా గోల్డ్ లోన్స్ వ్యాపారి కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. బంగారంపై తక్కువ వడ్డీ రేటుతో ఎక్కువ డబ్బులు ఇస్తుందని ప్రజలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కీర్తన గోల్డ్ లోన్స్ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో 600 గోల్డ్ లోన్ కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. విజయవాడ కేంద్రంగా కీర్తన గోల్డ్ లోన్ స్థాపించి విస్తరిస్తూ తెలంగాణ ఆంధ్రాలో 500 బ్రాంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గజ్వేల్ మేడ్చల్ తూప్రాన్ రామాయంపేట చేగుంట కామారెడ్డి మొదట ప్రాంతాలలో అందరికీ అందుబాటులో ఉండడానికి కీర్తన గోల్డ్ లోన్స్ బ్రాంచ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తులం 22 క్యారెట్ల బంగారానికి 56 వేల నుండి 60 వేల వరకు ఇస్తామని కేవలం 75 పైసల రెడ్డితో రుణాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా రాజు, కీర్తన గోల్డ్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, క్లస్టర్ మేనేజర్ భాస్కర్, బ్రాంచ్ మేనేజర్ ఐలేంధర్ గౌడ్, ఆపరేషన్ మేనేజర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



**మక్తల్, జనవరి 08, (జనంసాక్షి):** చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మక్తల్ మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బీజ్వర్ గ్రామానికి చెందిన పోర్ల నర్సిములు వయసు 36 సంవత్సరాలు ఈనెల 6న దాసర్ దొడ్డి గ్రామంలో ఉర్సు సందర్భంగా అదే గ్రామానికి చెందిన బంధువైన కంకేరి రంగప్ప ఇంటికి రావడం జరిగింది. ఈనెల 7న రాత్రి సమయంలో బహిర్భూమికి వెళ్లి కాలుజారి చెరువులో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు

• మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**తూప్రాన్, జనవరి 8, (జనంసాక్షి):** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు మనోహరబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బోయిన్పల్లి నుండి తూప్రాన్ వరకు భారీ కటౌట్లతో కాంగ్రెస్ జెండాలతో 3 వాహనాలు, బైక్ ర్యాలీగా బారీగా బైక్ కార్‌లతో ర్యాలీ తీసి స్వాగతం పలికారు. శుభాకాంక్షల నినాదాల మధ్య సభకు చేరుకున్న హనుమంతరావు మొదట కల్లకల్ బంగరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహిం చారు. అనంతరం మనోహరబాద్ ముత్యాలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు అనంతరం మనోహరాబాద్ చౌరస్తాలో కేకు కట్ చేసి నాచా రంకి బయలుదేరారు. అనంతరం పారిశుద్ధ కార్మి కులకు చీరల పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిపేట ఇంచార్జి తీగల హరికృష్ణ, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పాక్స్ చైర్మన్ మెట్టు బాల కృష్ణ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజ నేయులు గౌడ్ మనోహరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లారెడ్డి మండల ఉప సర్పంచ్ల ఫోరం మాజీ జిల్లా మైనార్టీ నాయకులు జావేద్ పాషా తూప్రాన్ మనోహరాబాద్ మేడ్చల్ ప్రాంతాల నుండి భారీ స్థాయిలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రాగా అందరి సమక్షంలో కేకును కట్ చేశారు అనంతరం మహిపాల్ రెడ్డి కేకును హనుమంతరావుకు తినిపించారు కార్యకర్తలు నాయకులు నినాదాలు మధ్య జన్మదిన వేడుకలు భారీగా నిర్వహించారు. అనంతరం సఫాయి కార్మికులకు చీరలను పంపిణీ చేయగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మాజీ ఎంపీ రమేష్ భిధురిని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలి



**మఖ్తల్, జనవరి 08, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి పిలుపుమేరకు ఏఐసీసీ అగ్ర నాయకురాలు, వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ పై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మఖ్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎంపీ రమేష్ భిధురిని వెంటనే క్షమాపణ చెప్పాలని, బీజేపీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేస్తూ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం మఖ్తల్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఆద్యక్షుడు వేణు గౌడ్ మాట్లా డుతూ ప్రియాంక గాంధీపై రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా సిగ్గుచేటన్నారు. బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో ఈ వ్యాఖ్యలతోనే అర్థం చేసుకోవచ్చని అన్నా రు. నాడు ఇందిరాగాంధీ హయాంలో గాని రాజీవ్ గాంధీ హయాంలో గానీ వైయస్సార్ హయంలో గాని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో గాని నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మహిళలకు బ్రహ్మరథం పడుతూ రాజకీ యంగా, ఆర్థికంగా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుంటే ఈ బీజేపీ ప్రభుత్వం మాత్రం మహిళ లను కించపరుస్తూ మహిళలను స్వేచ్ఛగా నిర్భ యంగా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని మం డిపడ్డారు. బిజెపి అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రమేష్ భీధురిని వెంటనే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేసారు. మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రవీందర్, ఎన్ఎస్‌యుఐ నియోజక్ వర్గ అధ్యక్షులు అఫ్రోజ్, మక్తల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు వాకిటి భాస్కర్, మంగనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్, ఊట్కూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ రెడ్డి, కృష్ణ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సర్వరాజు, నర్వ మండల యువజన కాంగ్రెస్ పోలీస్‌అశోక్ గౌడ్, కృష్ణ వంశీ, వీరేశ గౌడ్, రమేష్ యాదవ్ నియోజకవర్గం యువ జన కాంగ్రెస్ మండల, పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రి సీతక్కను ఆహ్వానించిన

- చైర్మన్ బీరం మాధవరెడ్డి

**అచ్చంపేట, జనవరి 8, (జనంసాక్షి):** మండల పరిధిలోని ఉమా మహేశ్వర క్షేత్రంలో ఈనెల 16 నుండి 22 వరకు జరిగే శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలకు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సితక్కకి శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేసినారు.

## పిల్లల పరిరక్షణ మనందరి బాధ్యత



**మఖ్తల్, జనవరి 08, (జనంసాక్షి):** మక్తల్ మండలంలోని మంతన్ గోడ్ గ్రామంలో జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ సభ్యులు మాట్లాడుతూ బాలల హక్కుల గురించి వివరించి వాటిని కాపాడడం మనందరి బాధ్యత అని అన్నారు. బాల్యవివాహాలు, బాల కార్మికులు లేని గ్రామంగా తీర్చిదిద్దడంలో గ్రామ ప్రజలందరి బాధ్యతని గుర్తు చేశారు. పిల్లలకు సమస్యలకు గురి అయితే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కి సమాచారం అందించాలని అన్నారు. 24/7 అన్ని వేళలో అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్కూల్ హెచ్ఎం, స్కూల్ పిల్లలు, మహిళా సంఘ సభ్యులు, ఆశ వర్కర్ అంగన్వాడి టీచర్లు, పంచాయతీ సెక్రెటరీ, జిల్లా బాలల పరిరక్షణ సభ్యులు, జి నరసింహులు, కవిత, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## డా. శివనారాయణ మృతి పార్టీకి తీరని లోటు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, జనవరి08, (జనంసాక్షి):** బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ శివనారాయణ అకాలంగా మృతి చెందడం పార్టీకి తీరని లోటని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో శివనారాయణ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బుధ వారం ఆయన స్వగృహాన్ని సందర్శించి మృతుడి పార్థీవదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ శివనారాయణ క్రమశిక్షణ కలిగిన నాయకుడని ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పట్ల స్పందించేవాడని గుర్తు చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు గట్టు యాదవ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల పార్టీ అద్యక్షుడు కే, మాణిక్యం, మాజీ జెడ్పీటీసీ ధర్మానాయక్, నాయకులు చిట్యాల రాము పాల్గొన్నారు. పెద్దమందడి మండల బలిజేపల్లి, జంగమాయపల్లి,పామ్ రెడ్డిపల్లి గ్రామాలలో నిరంజన్ రెడ్డి పర్యటించి ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చి ఆర్థిక సహాయం అందజేసారు. పానుగంటి పెంటయ్య,వడ్డే బాల్ చంద్రయ్య,రాములు, పాతిమా బేగం, చిట్టెమ్మ,రాములు కుటుంబాలను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ జయంతి మేడం, శేషివర్ధన్ రెడ్డి, నందిమల్ల అశోక్, రఘువర్ధన్ రెడ్డి, గోవర్ధన్, సురేష్, సత్యం, నరేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం

- స్థానిక సంస్థల్లో కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయం
- బీఆర్ఎస్ జిల్లా నేత వాకిటి శ్రీధర్



**వనపర్తి, జనవరి 08, (జనంసాక్షి):** అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కాం గ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసింది శూ న్యమేనని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి అలవి కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండానే ఎనలేని అప్పులు చేసి రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివాలా తీయించారని దుయ్యబట్టారు. కేసీఆర్ పదేళ్ళ పాలనలో సంపద సృష్టించి దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో ఉంచారని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని, కుంటి సాకులు చూపుతూ రైతు భరోసాను ఎగ్గొట్టడానికి కుయుక్తులు పన్నుతున్నారని దెప్పి పొడిచారు. మహిళలకు నెలకు రూ. 2,500 పింఛన్లు, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్‌లకు అదనంగా ఇస్తానన్న తులం బంగారం ఏమైందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడానికి ఓటర్లు సిద్దంగా ఉన్నారని వాకిటి శ్రీధర్ హెచ్చరించారు.

## స్టడీ మెటీరియల్ పంపిణీ



**మల్దకల్, జనవరి 8, (జనంసాక్షి):** పరీక్షల ముందు సిలబస్ పూర్తి చేసి రివైజ్ చేయడమన్నది విద్యార్థులకు చాలా కష్టమైనది ఈ సమయంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అన్నది చాలా ఉపయోగం వీటిని సద్వినియోగ పరచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు. బుధవారము మండల పరిధిలోని అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేద విద్యార్థుల ఆర్థిక స్తోమత వార్షిక పరీక్షల ముందు సమయానికున్న విలువను దృష్టిలో ఉంచుకుని10వ తరగతి విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రత్నసింహారెడ్డి, స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విష్ణు, సుమలత, అక్షితుడూ, ఋషి రాజు, ధనుంజయ, రవి, ఈరన్న, సరితలు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి




**మల్దకల్, జనవరి 8, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సోహన్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్‌అనే అంశంపై విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంను పెంపొందించేందుకు ద్వారా అభ్యసించడం డూయింగ్ బై లర్నింగ్ 21 రకాల కృత్యాలను పవన్ కుమార్ బృందం నేర్పించడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రోబోటిక్ అంశంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంను వివిధ కృత్యాల ద్వారా అందులో ఉపయోగించే సెన్సార్స్, కాంపోనెంట్స్ గురించి వివరంగాతెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి మల్దకల్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసుకున్నందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ వ్యవస్థాపకులు కొమరగిరి సహదేవ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి జి సురేష్, సాంకేతిక నిపుణులు పవన్ కుమార్ బృందం,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, ప్రదీప్ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత





**కృష్ణ, జనవరి 08, (జనంసాక్షి):** కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ సమీపంలో టై రోడ్‌లో బుధవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు. కానిస్టేబల్ సుదర్శన్, శ్రీనివాస్ ఎన్‌హెచ్‌పై గస్తీ తిరుగుతుండగా గుడేబల్లూర్ గ్రామానికి చెందిన ఏర్మల్ వెంకటేష్‌కు చెందిన ట్రాక్టర్ నిండగా ఇసుక తరలిస్తుండగా గమనించి చెక్ చేయగా ఇసుక కనిపించింది. గిర్ని సురేష్‌కి చెందిన ట్రాక్టర్ చెక్ పోస్ట్ దగ్గర ఆపి తనిఖీ చేశారు. నిండా ఇసుక ఉండడంతో ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ట్రాక్టర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నవీద్ తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం



**వనపర్తి టౌన్, జనవరి 8, (జనంసాక్షి):** హైదరాబాదులో రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి నిరసనగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా అధ్య క్షులు ఏ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము,అధికార ప్రతినిధి శ్రీశైలం, రామన్ గౌడ్, చిత్తారి ప్రభా కర్, బండారు కుమారస్వామి సీతారాములు, బీజేవైఎం అధ్యక్షులు రాజ శేఖర్ గౌడ్, ఎద్దుల రాజు, రాయన్న సాగర్, కృష్ణ గౌడ్, తిరుమలేశ్, సాయి నరేష్, శివ, శ్రీకాంత్, వెంకటేష్ నాయక్, గోపీనాథ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించండి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి జబ్బార్**

**వనపర్తి, జనవరి 08, (జనంసాక్షి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వ్యతిరేకంగా విధానాల్ని కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి జబ్బార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని కోరారు.



సిపిఎం రాష్ట్ర కమిటీ

పాన్గల్ మండల కేంద్రంలో సిపిఎం కార్యాలయంలో బుధవారం మండల కమిటీ సమావేశం జి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎండి జబ్బార్, సిపిఎం మండల కార్యదర్శి ఏం.బాల్య నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయ డంలో రెండు ప్రభుత్వాలు విఫలమయ్యాయని దుయ్యబట్టారు. రైతులు, కూలీలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై ఉద్యమించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో ఇందిరమ్మ ఇల్లు, భూమిలేని కూలీలకు పరిహారం చెల్లిస్తానని, రైతులకు రైతు భరోసా, పింఛన్ రేషన్ కార్డు, మౌలిక వసతులను అందజేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం గడిచిన నేటికీ అమలు చేయలేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత లేదని విమర్శించారు. ఈ రెండు లక్షల రుణమాఫీ అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. పానగల్, కేతేపల్లి, వెంగళయపల్లిలో రో డ్డు వెడల్పులో ఇండ్లు కూలిపోయిన లబ్ధిదారు లకు ఇల్లు మంజూరు చేయాలని, వారికి పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు భగత్ జమ్ములయ్య, జి.వెంకటయ్య, భీమయ్య సూర్యవంశం రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ చొరవతో తుంగభద్ర డ్యాం నుండి ఒక టీఎంసీ సాగునీటి విడుదల

- **కృతజ్ఞతలు తెలిపిన రైతులు**



**మానవపాడు, జనవరి 8, (జనంసాక్షి):** తుంగభద్ర డ్యాం నుండి ఒక టీఎంసీ సాగునీటి విడుదల కొరకు ఏపీ సమన్వయంతో, అధికారులతో మాట్లాడి ఇంజన్ టు పెట్టాలని కోరిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, సాను కూలంగా స్పందించిన ఏపీ అధికారులు, సాగునీటిని విడుదల చేయించిన ఎమ్మెల్సీకి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన రైతులు. మరో మూడు రోజుల్లో ఆర్డీఎస్, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం వరకు సాగునీరు వచ్చే అవకాశం ఉన్నదనీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, బుధవారం ఫోన్లో మాట్లాడి తుంగభద్ర డ్యామ్ నుండి ఏపీకి రావాల్సిన రెండవ ఇండెంట్ సాగునీటి విడుదలకు ప్రతిపాదనలు తుంగభద్ర డ్యామ్ అధికారులకు పెట్టాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అధికారులను కోరారు. స్పందించిన అధికారులు ఏపీకి రావాల్సిన సాగునీటి విడుదలకై తుంగభద్ర డ్యామ్‌కు ఇండెంట్ పంపుతున్నట్లు ఎమ్మెల్సీకి ఎమ్మెల్యేకి అధికారులు విన్నవించారు. రైతులు సాగు చేస్తున్న పంటలు ఎండిపోతున్నాయని అధైర్య పడవద్దు సకాలంలో సాగునీరు విడుదలవుతుందని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పేర్కొన్నారు. సకాలంలో సాగునీటిని విడుదల చేయించిన ఎమ్మెల్సీకి, ఎమ్మెల్యేకి అలంపూర్ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## నైపుణ్య విద్య బోధనతో ఉత్తీర్ణత పెంచాలి

- **రాష్ట్ర ఇంటర్ మెడియట్ డిప్యూటి డైరెక్టర్ లక్ష్మారెడ్డి**




**బిజినేపల్లి, జనవరి 8, (జనంసాక్షి):** విద్యార్థుల వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నైపుణ్య విద్యాబోధన చేపట్టాలని కళాశాల అధ్యాపక బృందాన్ని రాష్ట్ర ఇంటర్ మెడియట్ డిప్యూటి డైరెక్టర్ లక్ష్మారెడ్డి ఆదేశించారు. మండలంలోని పాలెంలోని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుదవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులను, రికార్డులను పరిశీలించి మాట్లాడారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అదనపు తరగతులు తీసుకోవడంతో పాటు వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే ఈఏపీసెట్ నిర్వహించి ఉన్నత విద్యాభ్యాసం చేసేలా ప్రొత్సహించాలని తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్, ఆధ్యాపకులు కళాశాలకు నూతన భవనం మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు మదన్ మోహన్ రెడ్డి, ఎండీ గౌడ్, గోపి, బండి నరసింహ, వెంకటయ్య, పద్మజ, వినోద్, రామకృష్ణ, రాములు, రేవతి, సిబ్బంది రాంమోహ్మాన్, విజయలక్ష్మి, నిజాముద్దీన్, సాయిలు, బాలమ్మ, రాజు తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారుడికి మృతికి ఘన నివాళి

**వనపర్తి క్రైమ్, జనవరి 08, (జనంసాక్షి):** వనపర్తి పట్టణానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ఆర్.ఎం.పి డాక్టర్ శివ నారాయణ నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం తోటి ఉద్యమకారులు బుధవారం క్రిష్ణగిరి లోని ఆయన నివాసానికి చేరుకొని డాక్టర్ శివ నారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఉద్యమకారులు పరామర్శించి ఓదారుస్తూ మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో శివ నారాయణ చురుకైన పాత్ర పోషించి ఉద్యమ ప్రతిభను చాటారని గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు చిలక రవి. రాష్ట్ర నాయకులు డాక్టర్ లతీఫ్, రాష్ట్ర నాయకులు ఏ ఆర్ గౌడ్. ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్ల దేవన్న నాయుడు, ఉద్యమకారులు నాగవరం జయరాములు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.



## టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా అనిల్ గౌడ్

- **రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నుంచి నియమక పత్రాన్ని అందుకుంటున్న అనిల్ గౌడ్**



**చారకొండ, జనవరి 8, (జనంసాక్షి):** చారకొండ మండల కేంద్రానికి చెందిన అడ్వకేట్ ఆరేళ్ల అనిల్ గౌడ్ టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ జాయింట్ కన్వీనర్‌గా బుధవారం నియమకయ్యారు. ఈసందర్భంగా టీపీసీసీ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అనిల్ గౌడ్ నియమక పత్రాన్ని అందజేశారు. అనిల్ గౌడ్ నియమకం పట్ల కుటుంబ సభ్యులు, మండల నాయకులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- **డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**





**గద్వాల నడిగడ్డ, జనవరి 8, (జనంసాక్షి):** మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసక్తి, అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించి, భూసేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచిం చారు. సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి నాలుగు ఎకరాల స్థలం అవసరం అవుతుందని, ఈ లెక్కన ప్రతి జిల్లాలో 150 ఎక రాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు వేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని అన్నారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద గిరిజనులకు అందించిన భూములను సైతం అభి వృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు లభించిందని అన్నారు. గిరిజనులకు అందించిన భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. తద్వారా సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పడుతుందని, గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం కల్పించినట్లవుతుందని అన్నారు. ప్రధానమంత్రి పీ.ఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ దిశగా రైతులను ప్రోత్సహిస్తే తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఉంటుందన్నారు. అలాగే, ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, ఈ మేరకు మినీ ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటు కోసం స్థల సేకరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, అదనపు కలెక్టర్ నర్సింగరావు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. తిరుపతి రావు, అడిషనల్ పిడి నరసింహులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపురం మండలంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





**శ్రీరంగాపూర్, జనవరి 8, (జనంసాక్షి):** వనపర్తి జిల్లా ప్రజా నాయకుడు ప్రజలకు ప్రజల కోసం పరితపించే వనపర్తి ముద్దుబిడ్డ ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి గారి జన్మదిన వేడుకలు శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తుడి మెగారెడ్డి ఎమ్మెల్యే ప్రజల మనిషి ప్రజల కోసం తపించిపోయే వ్యక్తి ఆపద కలిగిందన్న అవసరము వచ్చిందన్న నేనున్నానంటూ ముందుకు వచ్చే చేయూతనందించే మహోన్నతమైన వ్యక్తికి కులం మతం పేద ధనిక నీది నాది అని తేడా లేకుండా అందరితో కలిసిపోయి కష్టసుఖాలను పంచుకుంటున్న కన్నబిడ్డ లాగా ప్రజల సేవలకు అందిస్తున్నాడు. అలాంటి నాయకుడు జన్మదిన సందర్భంగా శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే తుడి మేగారెడ్డిగారి జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని మండల నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కంబాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యార్థులకు బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. తాటిపాముల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజనం చేయడానికి స్టీల్ ప్లేట్లు వితరణ, వెంకటాపూర్ నాగసానిపల్లి సేరుపల్లి గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. వెంకటాపూర్ గ్రామంలో ప్రజలు మేఘన అభిమానులు కలిసి కేక్ కట్ చేశారు. నాగసానిపల్లె గ్రామంలో ప్రజలతో కలిసి స్వీట్ పంచడంతోపాటు మండల వ్యాప్తంగా వివిధ కార్యక్రమాల నిర్వహించడం జరిగినది. శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ తరపున వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి గారికి మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరంగాపూర్ మండల నాయ కులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ పలుస రాజు గౌడ్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న, మండల ఎస్టీ సేల్ నాయకులు బలరాం నాయక్, వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య నాయుడు, కంబా లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం వెంకట స్వామి, జానంపేట కాంగ్రెస్ నాయకులు వెల్టూరు విజయ్ కుమార్ రెడ్డి, సేరిపల్లె గ్రామ కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటయ్య యాదవ్, నాగసాని పల్లె గ్రామ కాంగ్రెస్ నాయకులు మండగిరి చిన్న గోవిందు, అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మేఘన అభిమానులు పాల్గొనడం జరిగింది.

## క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్, జనవరి 8, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం మల్దకల్ మండలం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నుఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగింది. విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రికెట్, కబడ్డీలో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడడం జరిగింది. ప్రతి ఒక్క క్రీడాకారులు సోదరు భావంతో కలిసిమెలిసి కీడును ప్రదర్శించాలిని పేర్కొన్నారు. సింగల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్యంరెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మండలం పార్టీ నాయకులు చక్రధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్, మధు, సవారన్న, కురుమన్న, మహేష్, పాల్గొన్నారు.

## జిల్లా గజిటెడ్ అధికారుల క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 8, (జనంసాక్షి):** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మెదక్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం రోజు ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులను అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా చేయాలని గజిటెడ్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎ.విట్టల్, కార్యదర్శి నాగభూషణం గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, కోశాధికారి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు వేణు, ఏఆర్ మహేష్ సౌజన్య మధులత జెంట్స్ సెక్రెటరీ నాగరాజు హరి వెంకటప్రసాద్ బాల్నర్సయ్య శిరీష స్వరూప రాథోడ్ ఆర్గనైజర్ సెక్రెటరీ సుదర్శన్ యాదగిరి పబ్లిసిటీ సెక్రెటరీ వెంకట రాజశేఖర్ ఆఫీస్ సెక్రటరీ బాల్ రెడ్డి కల్చరల్ సెక్రెటరీ నరేందర్ జాయెదలి స్పోర్ట్స్ సెక్రటరీ సుధాకర్, పి మహేష్ కిష్టయ్య లింగేశ్వర్ గంగాధర్, జిల్లా అధికారులు డిపిఆర్ఓ డిపిఓ డిఆర్డిఏ సిపిఓ అన్ని శాఖధిపతులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు.

## బెక్కేశ్వర శివాలయంలో విగ్రహాల ధ్వంసం

- మండలంలో వరుసగా రెండవది
- భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు



**చిన్నంబావి, జనవరి 8, (జనంసాక్షి):** వరుసగా మండలంలో దేవాలయాల విగ్రహాలు ధ్వంసం కావడం, ఆభరణాలను దొంగిలించడం స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. నిన్నటికి నిన్న చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామంలో తిరుమలనాథ స్వామి ఆలయంలో బంగారం, వెండి ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్లారు. ఈరోజు చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన బెక్కేశ్వర శివాలయంలో గుర్తుతెలియని దుండగులు నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేశారు. ఉదయం పూజకై శివాలయానికి వెళ్లిన భక్తాదులు ఆ ఘటనను చూసి గ్రామస్తులకు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. పోలీసులు క్లూస్ టీం వారికి సమాచారం అందించగా వారు జాగిలాన్ని తీసుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడ సేకరించిన ఆనవాళ్లను ల్యాబ్ కు పంపిస్తామని త్వరలోనే నిందితులను గుర్తిస్తామని తెలిపారు. నవగ్రహాల ధ్వంసం చేయడాన్ని గ్రామస్తులు తీవ్రంగా ఖండించారు. వరుస ఘటనలు పోలీసులకు సవాల్‌గా మారింది. ఇప్పటికైనా పోలీసులు ఈ సంఘటనలను పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని మండల ప్రజలు, బెక్కెం గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థులకు వ్యక్తి గత ఫొటోలున్న క్యాలెండర్ విడుదల

- ఉపాధ్యాయుడు బోకూరి బాల్ రెడ్డి వితరణ



**చేర్యాల, జనవరి 08, (జనంసాక్షి):** చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపీపీఎస్ లో చదువుతున్న విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు బోకూరి బాల్ రెడ్డి బుధవారం ఆ పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత ఫోటోలు ఉన్న క్యాలెండర్‌ను విడుదల చేయడంతో పాటు పెన్నులు, పెన్సిళ్లు వితరణ చేశారు. వారిని గ్రామస్తులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. కిషన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డీ. అయిలయ్య, ఈగ ఆంజనేయులు, కర్రోల్ల విజయ్ కుమార్, అంగన్ టీచర్లు పాల్గొన్నారు.

## కూలి రేట్లు పెంచాలి : డాక్టర్ ప్రేమ్ కుమార్



**మల్దకల్, జనవరి 8, (జనంసాక్షి):** గద్వాల్ జిల్లాలో పంటపొలాల్లో పనిచేసే దినసరి కూలీల రేట్లు పెంచాలని సామాజిక విప్లవకా రుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అడిషనల్ కలె క్టర్ (రెవెన్యూ)ని బుధవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎన్నో సంవత్సరాల నుండి దినసరి కూలీలు తక్కువ కూలికి పని చేస్తున్నారని, వారి జీవితం మొత్తం పొలాల్లోనే గడిచిపోతుందనీ, సంవత్సరాల నుండి తక్కువ కూలికి పనిచేస్తూ జీవనం గడుపుతు న్నారని, అలాంటి వాళ్ళను ఆదుకోవాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందని, కష్ట పడుతున్న వారి జీవన విధానంలో ఎటువంటి అభి వృద్ధి లేకపొగ, వారి పిల్లలకు మంచి విద్యాను, ఆరోగ్యాన్ని అందించలేక పోతున్నారని దీని దృష్టిలో పెట్టుకొని అడిషనల్ కలెక్టర్ రేట్లు పెరిగేలచర్యలు తీసుకోవాలని ప్రేమ్ కుమార్ కోరారు.

## నేడు మండలానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రాక



**ఉర్కొండ, జనవరి 8, (జనంసాక్షి):** మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గురువారం రోజు రానున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము గోని వెంకటయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి తెలియజేశారు. ముందుగా 11 గంటలకు మండల రెవెన్యూ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుంది. అనంతరం ఊరుకొండ పేట పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో పాలకమండలి ప్రమణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## బిసి కాలనీ వాసులకు దారి స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డిఓ



**నర్వ, జనవరి 8, (జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న బిసి కాలనీ వాసులు ధారికోసం పెట్టుకున్న అర్జీకి స్తల పరిశీలన చేసిన ఆర్డీఓ రాంచెందర్ నాయక్. తహసీల్దార్ కార్యాలయం వెనక బాగంలో ఉన్న బీసి కాలనీకి ధారి వదలాలని ఇటీవల ఎమ్మెల్యె డాక్టర్. వాకిటి శ్రీహరితో కలిసి జిల్లా కలెక్టర్‌కు కాలనీ వాసులు ఇచ్చిన పిర్యాదు మెరకు కలెక్టర్ ఆదేశానుసారంగా బుదవారం నారాయణ పేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రాంచెందర్ నాయక్ స్థలన్ని, తహసీల్దార్ మల్లారెడ్డి, ఆరై మల్లేష్, గ్రామస్తుల అద్వర్యంలో స్థల పరిశీలన చేశారు. కాలనీకి 20 ఫీట్ల దారి వది లెందుకు నివేదికను జిల్లా కలెక్టర్ కు అందిస్తాము అన్నారు. కలెక్టర్ అదేశాల అనంతరం ధారికి హదులు చూపుతామని తెలిపారు. అనంతరం పెదకడ్మూర్ గ్రామసమీపంలోని సర్వే నెం, 242లోని ప్రభుత్వ భూమిలో 4 ఎకరాలు సోలార్ ప్లాంట్ కొరకు స్తపరిశీలన చేశారు, ఈ నివేదికలను, జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు, బీసం చెన్నయ్య సాగర్, జగన్మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఏమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కొత్తపల్లి, జనవరి 8, (జనంసాక్షి):** కొత్తపల్లి మండలం భూనిడ్ గ్రామానికి చెందిన మహిపాల్ గౌడ్ నాలుగు రోజుల క్రితం బైక్ ప్రమాదానికి గురికావడం జరిగింది, అనే విషయం తెలిసి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మహబూబ్నగర్ లోని ఎస్ వి ఎస్ హాస్పటల్ కి వెళ్లి మహిపాల్ గౌడ్ ని కలసి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

- పట్టించుకోని విద్యుత్ అధికారులు



**సదాశివాపేట, జనవరి 08, (జనంసాక్షి):** సదాశివపేట పట్టణంలోని 22వ వార్డు గుండంబాయ్ ప్రక్కన నుంచి వెళ్లే దారిలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వార్డ్‌కు సంబంధించిన ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. విద్యుత్ ఏఈ, వార్డ్ కౌన్సిలర్, మున్సిపల్ అధికారులకు విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉందని తెలిపినప్ప టికీ స్పందన కరువైందని వార్డ్ ప్రజలు మండిపడుతున్నారు. వెంటనే కిందికి ఒరిగిన విద్యుత్ స్తంభానికి మరమత్తులు చేయాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

- కాంగ్రెస్ జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి



**నాగల్గిద్ద, జనవరి 08, (జనంసాక్షి):** నాగల్గిద్ద మండలం మావినెల్లి, ఎన్జీ హుక్రాన గ్రామలకు చెందిన బాధితులకు కాంగ్రెస్ జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి బుధవారం అందజేశారు. గోదావరి భర్త చేన్నప్పకు రూ.60 వెలు, నర్సు గొండకు రూ.29500/- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్‌లు మనోహర్ పటేల్, బాస్వరాజ్, సాగర్, జానీ పటేల్, విష్ణువర్ధన్ రెడ్డి, సంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ కానుకగా సరుకులు పంపిణీ

- పడమటి అనంత్ రెడ్డి

**కొండాపూర్, జనవరి 8, (జనంసాక్షి):** మండల పరిధిలోని గుంతపల్లి గ్రామంలో పడమటి అనంత్ రెడ్డి, తన సొంత నిధులతో సంక్రాంతి పండుగ కానుకగా గ్రామంలోని నాలుగు వందల కుటుంబాలకు ఇరువై మూడు, రకాల సరుకులను ఇంటింటికి ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అనంత్ రెడ్డి పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఖైదీలకు.."ఉచిత న్యాయసేవలు"

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్





**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 8, (జనంసాక్షి):** జైల్‌లోని ఖైదీల కేసులను పరిష్కరించేందుకు అవసరమైన న్యాయసేవలు అందించేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని, ఖైదీల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు.. సంగారెడ్డి జిల్లా సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి గారి సూచనల మేరకు.. సంస్థ కార్యదర్శి బి.రమేష్ బుధవారం సంగారెడ్డి జిల్లా, కంది సెంట్రల్ జైలును పరిశీలించారు. సెంట్రల్ జైల్లో ఖైదీలకు అందుతున్న సేవలు, ఆరోగ్య సమస్యలు, వివిధ రకాల సౌకర్యాలు, తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఖైదీలతో అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అందాల్సిన అవసరాలు, సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని పర్యవేక్షకుడికి ఆదేశించారు. కార్యక్రమంలో జైలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- ఇందిర మహిళా శక్తి పథకంతో మహిళల్ని కోటిశ్వర్లుగా తయారు చేయాలి
- 100 కోట్ల రూపాయల మహిళలకు పంపిణీ చేయాలనీ లక్ష్యంగా పెట్టుకున్నాం
- మహిళలు వాళ్ళ కాళ్ళ మీద వారు నిలబడాలి
- 20 రకాల యూనిట్స్ అందుబాటులో ఉన్నాయి
- ఇందిర మహిళా శక్తి పథకంతో లో సంచార చేపల విక్రయ వాహనము పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 8, (జనంసాక్షి):** మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా... ఇంద్ర మహిళా శక్తి పథకంతో మహిళలని కోటీశ్వరులుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ఇందిర మహిళా శక్తి పథకంతో భాగంగా సంచార చేపల విక్రయ వాహనము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ఇందిరా మహిళా శక్తి అని ఈ పథకం ద్వారా మహిళలని కోటీశ్వరులుగా తయారు చేయాలన్నారు. మహిళలకు మంచి ఆదాయం వచ్చి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి, స్ఫూర్తిగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకంలో మీసేవ, పౌల్ట్రీ, నాటు కోళ్లు పెంపకం, క్యాంటీన్లు, ఇతర 20 రకాల యూనిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సంవత్సరానికి 100 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకొని మహిళలకు పంపిణీ చేస్తున్నామన్నారు. నార్సింగ్ మండలానికి చెందిన కళ్యాణి అనే మహిళకు రుణము, ఇతర సబ్సిడీతో 10 లక్షల వరకు రుణం పొందిందన్నారు. ఇలాంటి అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ శ్రీనివాసరావు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన మాట్లాడితే కేసులే

- మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**జోగిపేట, జనవరి 08, (జనంసాక్షి):** రైతుల పక్షాన మాట్లాడితే కేసులు పెట్టి వేధిస్తున్నారని ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికలయ్యాక ఒక మాట మాట్లాడుతున్నారని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు, బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు రూ. 15000 రైతుబంధు ఇవ్వాలని, కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నోటికి నల్ల గుడ్డలు కట్టుకొని మహా ర్యాలీ నిర్వహించి అక్కడ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు, అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రైతు పక్షపాతి అని రైతు భరోసా 15000 ఇస్తామని రైతుల పట్ల ఎన్నో వాగ్దానాలు చేసి గద్దెనిక్కారని ఇప్పుడు అది మరిచి రైతుల పట్ల వివక్ష చూపుతున్నారు అన్నారు. రైతులు వారి భూమి కోసం ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి బేడీలు వేసుకొని తీసుకెళ్తున్నారు అన్నారు. ఇక ప్రశ్నిస్తే కేసులేనని ఆయన దుయ్యబట్టారు. ఏడాది కాలంలోనే కాంగ్రెస్పై ప్రజలకు విసుకు చెందిందని ఆయన ఎద్దేవా వేశారు. ర్యాలీలో దారి పొడవునా నినాదాలు చేసుకుంటూ ర్యాలీ సాగించారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి లింగాగౌడ్ డిబి నాగభూషణం చాపల వెంకటేశం, బీర్ల శంకర్, అశోక్, బిఆర్ ఎస్ పార్టీ మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంతూర్ శశి కుమార్ పాల్గొన్నారు.

## యువజన సంఘాల ఆధ్వర్యంలో శ్రమదానం



**జిన్నారం, జనవరి 8, (జనంసాక్షి):** గుమ్మడిదల మండల కేంద్రంలో జాతీయ రహదారి మెదక్- హైదరాబాద్ 765 డి రోడ్డు ప్రక్కన చెత్తా చెదారాన్ని మండల యువజన సంఘాల సమితి అధ్యర్యంలో బుధవారం నాడు తొలగించారు. ఈ శ్రమదానం కార్యక్రమంలో గుమ్మడిదల గ్రామ పంచాయతి కార్యనిర్వహణ అధికారి ప్రభాకర్, జిల్లా యువజన సంఘాల సమితి ప్రతినిదులు మంద భాస్కర్ రెడ్డి, వి.ఎం.ఎల్లయ్య. పాల్గోని శ్రమదానం కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని గ్రామీణ పారిశుధ్యంపై దృష్టి సారించాలని చుట్టూ ప్రక్కల చేత్తా చెదారం వేయకుండా సంపూర్ణ ఆరోగ్య గ్రామాలలుగా తీర్చిద్దాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం శ్రమదానం చేసిన చోట పశుల పాకలు ఉండడంతో అక్కడ రేబిస్ అహర వ్యర్థ పదార్థాలు రోడ్డు ప్రక్కన వేయడంతో ప్రయాణికులకు కుక్కలతో, పందులతో కోతులతో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాటి నివారణ కోసం తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఇష్టానుసారంగా వేస్తున్నా వ్యర్థాలు అరికట్టాలని సూచించారు. మల్లెపల్లి ప్రకాష్, విష్ణువర్ధన్, ముద్దంగుల ప్రసాద్, బత్తెపు ఈశ్వర్, భయన్నోల్ల దాసు, ఉప్పరి శేఖర్, కోలుకూరి పోచయ్య పాల్గొన్నారు.

### ప్రజారోగ్యంపై వైద్య ఆరోగ్యశాఖ

## తీసుకున్న చర్యలు హర్షనీయం

- టీ.బి సభ్యుల బృందం కి తాబు
- జిల్లాలో టీ.బి నియంత్రణకు పటిష్ట చర్యలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 8, (జనంసాక్షి):** ప్రజారోగ్యంపై వైద్య ఆరోగ్య శాఖ తీసుకున్న చర్యలు హర్షనీయమని జాతీయ టీ.బి సభ్యుల బృందం కితాబు ఇచ్చారు. బుధవారం అల్లాదుర్గ్ మండలం ముప్పారం గ్రామంలో జరుగుతున్న నిక్షయ్ శిబిర్ను జాతీయ టీ.బి సభ్యుల బృందం సందర్శించారు. గ్రామంలో పర్యటించి ప్రజలను టీ.బి పై అవగాహననను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో టీ.బి నియంత్రణకు విశేష కృషి చేస్తున్నట్లు, అదేవిధంగా ప్రజా ఆరోగ్యపరిరక్షణ ధ్యేయంగా డెంగ్యూ, మలేరియా నివారణకు ఆరోగ్య శాఖ యంత్రాంగం పగడ్బందీగా చర్యలు తీసుకుంటుందని క్షేత్రస్థాయిలో డెంగ్యూ, మలేరియా నివారణకు ఫ్రైడే -డ్రై డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పరిసరాల పరిశుభ్రత పై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. అనంతరం జాతీయ టీ.బి సభ్యుల బృందం మెదక్ జిల్లా ఆస్పత్రిలో టీ.బీ నాట్ సెంటర్ ను పరిశీలించారు. జాతీయ టీ.బి బృందంలో డాక్టర్ సంజీవ్ చౌహన్, అభిషేక్, విష్ణు రాజేశ్వరి, జిల్లా టీ.బి అధికారి నవీన్ కుమార్, అల్లాదుర్గ్ వైద్యాధికారిణి డాక్టర్ సారిక తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్లకు రూ.45 లక్షలు మంజూరు

**పాపన్నపేట, జనవరి 08, (జనంసాక్షి):** మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాపన్నపేట మండలం,ఏడుపాయల వనదుర్గా క్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తున్నారని భాజపా పాపన్నపేట మండల అధ్యక్షుడు బికొండ రాములు పేర్కొన్నారు.బుధవారం పాపన్నపేటలో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండల పరిధి లోని ముద్దపూర్, అర్కెల, తమ్మాయిపల్లి, సీతానగరం, అన్నారం, మల్లంపేట, పాతలింగాయిపల్లి, నామాపూర్, గాజులగూడెం,( గామానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం గ్రామాలకు రూ.45 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో భాగంగా భాజపా నాయకులు సత్యనారాయణ, వడ్ల సంతోష్, భాగేష్, గౌస్ తదితరులు ఉన్నారు.

# చరిత్రకెక్కిన మేఘా రక్తదాన శిబిరం



కలిసి కేకును కోసి విద్యార్థులకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యారులకు నోట్ పుస్తకాలను పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముక్తకంఠంతో ఎమ్మెల్యే గారికి జన్మదిన శుభాకాంక్షలు చేసిన విద్యార్థులతో ఎమ్మెల్యే సెల్ఫీలు దిగారు. పుట్టినరోజు సందర్భంగా ఖిల్లా ఘణపురం మండలం గట్టు కాడిపల్లి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సతీమణి శారదా రెడ్డి దంపతులు. ఖిల్లా ఘణపురం దొంతికుంటతండా మోడల్ స్కూల్లో తన పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి కేకును కట్ చేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు. వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుక. వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పుట్టినరోజు వేడుకలను మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో, దడవాయులతో, మార్కెట్ యార్డ్ వ్యాపారస్తులతో, హమాలీలతో, కలిసి ఆయన కేకును కోసి పుట్టినరోజు చేసుకున్నారు. రైతుల అభ్యున్నతి కోసం పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అనేది చైర్మన్ పేర్కొన్నారు.

# కిడ్నాప్ కేసును 24 గంటలలోపు ఛేదించిన పోలీసులు

కిడ్నాప్ కేసు వివరాలు శాంతినగర్ టౌన్ కు చెందిన కిరణం షాప్ యాజమాని మలే రమేష్ బాబు కు తాను అప్పు ఇచ్చిన నూగల రామయ్య బావమరిది శ్రీనివాస్ ను అంటూ ఒక వ్యక్తి ఫోన్ చేసి మీకు మా భావ ఇవ్వాల్సిన అమౌంట్ వడ్డీ తో ఇస్తామని సోమవారము పోన్ చెయ్యగా అతను మాటలు నమ్మి రమేష్ బాబు హైదరాబాదు వెళ్లి అక్కడకు వచ్చాను అని పోన్ చెయ్యగా తాను రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో ఉన్నానని నాగోల్ చౌరస్తా కు వెళ్లు అక్కడ మా తమ్ముడు ఉంటాడు డబ్బులు ఇస్తాడు అని చెప్పగా వారి మాటలు నమ్మిన రమేష్ బాబు ఆరంఘర్ చౌరస్తా నుండి నాగోల్ కు వెళ్ళగా కు వెళ్ళగా అక్కడకు ఒక వ్యక్తి వచ్చి శ్రీనివాస పంపించాడు అనీ రమేష్ కు చెప్పి ఆదిత్య నగర్ లో ఉన్న ఇంటి వద్దకు వచ్చి డబ్బులు తీసుకుని వెళ్ళమన్నాడు అని చెప్పి రమేష్ ను తిసుకొని ఆటోలో ఒక ఇంటికీ వెళ్ళడం జరిగింది. ఇక్కడికి వచ్చాక ఇంట్లో నలుగురు వ్యక్తులు మంకీ క్యాపులు, బ్లాక్ స్వెటర్స్ వేసుకొని ఉన్న వ్యక్తులు రమేష్ ను గట్టిగా పట్టుకొని కుర్చీలో కూర్చోబెట్టి చేతులు, కాళ్ళను తాడుతో కట్టి రూములో బంధించి చేతులతో కొట్టి ఫోన్ తీసుకొని మాకు డబ్బులు అవసరం ఉన్నాయి వెంటనే 50 లక్షల రూపాయలు కావాలి మీకు తెలిసిన వాళ్ళతో తెప్పించు లేదంటే నిన్ను చంపేస్తామని బెదిరించడం జరిగింది. మరల కొద్దిసేపటి తర్వాత నీకు తెలిసిన దోస్తులు ఎవరైనా ఉంటే 10 లక్షల రూపాయలు క్యాష్ తెప్పించు లేదంటే ట్రాన్స్ఫర్ చేయించు అన్ని చెప్పగా, రమేష్ స్నేహితులైన శివ నారాయణ కి ఫోన్ చేసి పది లక్షల రూపాయలు తీసుకొని హైద్రాబాద్ కి తీసుకొని రమ్మని చెపించారు . రమేశ భార్య సుభాషిణి కు అనుమానం రాకుండా ఉండడం కోసం వాళ్లు రమేష్



యొక్క నెంబర్ నుండి తన భార్య ఫోన్ కి ఫోన్ చేయించి నాకు ఫిట్స్ వచ్చి కింద పడిపోయిన్నాను ఏమి కాలేదు డాక్టర్ వద్ద చూయించుకుని వస్తానని చెప్పమని చెప్పగా రమేష్ అదే విధంగా తన భార్యతో ఫోన్లో చెప్పించారు. ఇట్టి విషయంలో భార్యకు అనుమనం రాగ వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వగా శాంతి నగర్ ఎస్సై సంతోష్ ఈ విషయం శాంతి నగర్ సీఐ టాటా బాబు, డి.ఎస్పి మొగిలయ్య,జిల్లా ఎస్పీ కి తెలియజేయగా జిల్లా ఎస్పీ వెంటనే ఇన్వెస్టిగేషన్ ప్రారంభించిన కేసును చేదించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. రమేశ ఫోన్ కాల్, ఇతర సాంకేతిక పరిజ్ఞాన%శీ% తో వారి లొకేషన్ ను శాంతి నగర్ పోలీసులు గుర్తించి ప్రత్యేక వాహనంలో ఇద్దరు కానిస్టేబుళ్లు ను అక్కడకు పంపించి రమేష్ ను బంధించిన ఇంటిని చేరడం జరిగింది. పోలీసులను చూసిన నిందితులు కొందరు పారిపోగా ఇద్దరినీ అదుపులోకి తీసుకుని మళ్లీ కారులో బాధితుడిని తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. పోలీసులు తీసుకున తక్షణ చర్య ద్వారా బాధితుడు ,కుటుంబ సభ్యులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై కే.రాణి



**వీపనగండ్ల జనవరి 8, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా చరవాణి ద్వారా చేసి ఓటీపీలు చెప్పమని అడుగుతే చెప్పవద్దని ఎస్సై కే.రాణి గ్రామ ప్రజలకు వివరించారు. బుధవారం మండల కేంద్రంలోని రచ్చకట్ట వద్ద ఎస్సై కె రాణి సైబర్ నేరాలు, రహదారి నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరికైనా సైబర్ నేరగాళ్ల పట్ల అనుమానం ఉంటే వెంటనే 1903 సంఖ్యకు చరవాణి ద్వారా లేదా పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. వాహనదారులు తప్పకుండా రహదారి నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలని, కార్లు నడిపేవారు రక్షణగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనాలు నడిపేవారు లైసెన్స్ కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ అశోక్, మాసుమ్, సురేష్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 8, (జనంసాక్షి):** మండలాలు అభివృద్ధి పథంలో నడవాలి అంటే సంబంధిత మండల అభివృద్ధి అధికారులు పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, అన్ని మండలాల ఎంపీడీవోలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఏపిఎమ్‌లు సీసీలు, మున్సిపల్ కమిషనర్‌తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మండల అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు త్రాగునీరు, మహిళలకు సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిని గుర్తించుట, బాల్య వివాహాల నిర్మూలన, మైక్రో ఎంటర్ప్రైజెస్ పార్కుల ఏర్పాటు మండల అభివృద్ధి పై చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని దూర దృష్టితో ఆలోచించి సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజును వేడుకలు పాల్గొన్న పాల్గొన్న శ్రీరంగాపూర్ కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపూర్, జనవరి 8, (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిధి లోని నాగరాల ఒకటో సెంటర్లో వనపర్తి అభివృద్ధి ప్రదాత వనపర్తి ముద్దుబిడ్డ తుడి మెగా రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలను మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాగరాల గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు గారితో కేక్ కట్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి ఎస్సీ సెల్ ప్రధాన ఆశన్న గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు నాగరాల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

- లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్



**చిన్నశంకరం పేట, జనవరి 8, (జనంసాక్షి):** ఖాజాపూర్ తండాకు చెందిన ధరావత్ శ్రీనివాస్ కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వారి కుటుంబానికి పరామర్శించి బుధవారం ఐదువేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి శ్రీనివాస్ నాయక్ డి. శివ, శంకర్, జగన్, మోతిలాల్, విట్టల్, గోపాల్, స్వామితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆంగ్ల మాధ్యమ గురుకులాల్లో.."దరఖాస్తుల స్వీకరణకు ఆహ్వానం"..!

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు..!



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 8, (జనంసాక్షి):** ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థినులు విద్యనభ్యసించేందుకు దరఖాస్తుల స్వీకరణకు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరి తెలిపారు. 2025 /26 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలు పొందేందుకు బాల, బాలికలు ఫిబ్రవరి 01లోపు అంతర్జాలంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 23న సాధారణ ఎంట్రెన్స్ టెస్ట్ జరగనుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ధ్రువ పత్రాలు సకాలంలో పొందేందుకు కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేకంగా.. "సహాయక కేంద్రం" ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2025/26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ, గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9వ తరగతి వరకు, రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో ఖాళీగా ఉన్న గురుకులాల్లో ప్రవేశాల కోసం ఆసక్తిగల విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.